# పీర్జాదిగూడలో జమదగ్ని మహాముని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న

## డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్





**మేడిపల్లి,జులై 21 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి హరి మోహన్ రెడ్డి)** పీర్జాదిగూడలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన జమదగ్ని మహాముని -- శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిగారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి తో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి సత్యనారాయణ , డీసీసీ ఉపాధ్యక్షులు బాలు రెడ్డి , కొల్తూరు సాయి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, విష్ణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# "సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి

## కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు..







**ఉప్పల్,జులై 21 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి హరి మోహన్ రెడ్డి)** సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ కచ్చిర్ స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బజారు జగన్నాథ్ గౌడ్ ,తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,మంద మురళి కృష్ణ రెడ్డి, మాశెట్టి రాఘవేందర్, భూత్కూరి మదన్ గౌడ్,కన్నమైన నరేష్, భాస్కర్ రెడ్డి. గోరిగ మహేష్.అలుగుల అనిల్. బచ్చా రాము,రాంరెడ్డి,రంగుల శేఖర్,ముదిగొండ రవి,ప్రశాంత్ రెడ్డి ,మినంపల్లి కిషోర్ ,చంద్రశేఖర్ రెడ్డి,విజయ్,ఆసిఫ్,బట్కిరి కుమార్,తైసిన్,మోసిన్,అతిఫ్,వహీద్ మరియు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సైబరాబాద్ సైబర్ నేరాల పోలీసుల ప్రతిభ

## మోసపోయిన బాధితులకు రూ.25 కోట్లకు పైగా సొమ్ము వాపస్

**శేర్లింగంపల్లి,జులై 21 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.ఈరన్న)** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ నేరాల విభాగం అధికారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ ఏడాది తొలి ఏడు నెలల్లో (జనవరి నుండి జూలై వరకు) సమాచార సాంకేతిక ఆర్థిక మోసాల బారిన పడిన బాధితులకు చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసి, న్యాయస్థానాల ఉత్తర్వుల ఆధారంగా రూ. 25 కోట్లకు పైగా నగదును తిరిగి ఇప్పించడంలో విజయం సాధించారు. పోలీసుల వేగవంతమైన దర్యాప్తు, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే నిలిపివేయడం, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలతో నిరంతరం సమన్వయం పాటిస్తూ న్యాయపరమైన చర్యలు సమర్థవంతంగా చేపట్టడమే ఈ విజయానికి కారణమని అధికారులు వెల్లడించారు.

**సమన్వయంతోనే సొమ్ము వాపస్:**

బాధితులకు నగదు తిరిగి ఇచ్చే ప్రక్రియలో పోలీసులు, నిధి సంస్థలు (బ్యాంకింగ్ వ్యవస్థ) మరియు న్యాయస్థానాలు కలిసి పనిచేస్తాయి. వివిధ సంస్థల సమన్వయం మరియు చట్టపరమైన నిబంధనల వల్ల కొంత సమయం పట్టినప్పటికీ, వీలైనంత త్వరగా బాధితులకు సొమ్ము అందేలా అధికారులు క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటున్నారు.

**బాధితులకు ముఖ్య సూచనలు:**

మోసానికి గురైన వెంటనే జాతీయ సైబర్ నేరాల సహాయ సంఖ్య 1930 కు పిలుపు (కాల్) చేయాలి లేదా జాతీయ సైబర్ నేరాల నమోదు వేదికలో ఫిర్యాదు చేయాలి. వెంటనే ఫిర్యాదు చేయడం వల్ల మోసగాళ్ల ఖాతాల్లో ఉన్న నగదును నిలిపివేసి, తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశాలు పెరుగుతాయి. లావాదేవీలకు సంబంధించిన రశీదులు, ఆధారాలు భద్రపరుచుకుని దర్యాప్తునకు సహకరించాలి. నూతన డిజిటల్ విధానం "ధన పునరుద్ధరణ వ్యవస్థ": బాధితులకు సొమ్మును మరింత వేగంగా అందజేసేందుకు కేంద్ర హోంశాఖ, భారతీయ సైబర్ నేరాల సమన్వయ కేంద్రం ఆధ్వర్యంలో ఒక నూతన డిజిటల్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా నిలిపివేసిన నిధులను పారదర్శకంగా బాధితులకు బదిలీ చేస్తున్నారు. ఈ విధానంలో భాగంగా బ్యాంకు మంజూరు చేయాల్సిన మొత్తాన్ని నిర్ధారించిన తర్వాత, బాధితుడి చరవాణికి సమాచార సందేశం మరియు విద్యున్మాన తపాలా ద్వారా ఒక జాలక లంకె (లింక్) వస్తుంది. బాధితుడు తన ఫిర్యాదు అంగీకార సంఖ్య, ఏకకాల రహస్య సంకేతంతో ప్రవేశించి, తన బ్యాంకు ఖాతా వివరాలు, ఆదాయపు పన్ను గుర్తింపు కార్డు (పాన్ కార్డ్) మరియు కోర్టు ఉత్తర్వులను సమర్పించాల్సి ఉంటుంది. దర్యాప్తు అధికారి ఆ వివరాలను పరిశీలించి ఆమోదించిన వెంటనే, సంబంధిత బ్యాంకు నేరుగా బాధితుడి ఖాతాలో సొమ్మును జమ చేస్తుంది. గత ఒక్క నెలలోనే ఈ నూతన విధానం ద్వారా సుమారు రూ. 2 కోట్ల ధన పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించినట్లు శేర్లింగంపల్లి సైబర్ నేరాల విభాగాధిపతి (డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్) కె. పుష్ప తెలిపారు.ం

# ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్







**శేరిలింగంపల్లి,జులై 21 .అక్షర టైమ్స్ : -(ప్రతినిధి ఎం.ఈరన్న)** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. మల్లికార్జున్ ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలతో కలిసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కట్టుబాటుతో దేశవ్యాప్తంగా విశ్వసనీయ నాయకుడిగా గుర్తింపు పొందిన మహా నేత మల్లికార్జున్ ఖర్గే అని కొనియాడారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష పదవి వరకు ఎదిగి, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై పోరాడుతూ, దేశ ప్రజల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం బలమైన స్వరం వినిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్, శేరిలింగంపల్లి విభాగాధ్యక్షుడు జహంగీర్, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివరావు, యాద గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, పట్వారీ శశిధర్, ప్రభాకర్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, గఫర్, దేవరాజ్, జావేద్, లక్ష్మినారాయణ, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శ్రీహరి గౌడ్, శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్, ఉపాధ్యక్షుడు నితిన్ గౌడ్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేందర్ ముదిరాజ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చంద్రమౌళి, రవి కుమార్, భరత్, ఖాజా, ముజీబ్, పద్మరావు, సుధాకర్, అంజద్, మహిళా కాంగ్రెస్ నాయకులు రామేశ్వరమ్మ, జయ, శాంత, స్వాతి, శిరీష, వహీదా, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీరాలంటే జగనన్న రావాలి.. మాజీమంత్రి కాకాణి





**పొదలకూరు,జులై 21 .అక్షర టైమ్స్ : (రిపోర్టర్ ఆనంద్)** పొదలకూరు మండలం, మహ్మదాపురం గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా యూరియా దొరకక నానా అవస్థలు పడ్డామని కాకాణి ముందు రైతులు తమ కష్టాలను వివరించారు.గ్రామాలలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని కాకాణి ముందు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మహ్మదాపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చల్లా ఇందిరమ్మకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి పాలన వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.వైఎస్సార్‌సీపీ మద్దతుదారులకు ఉపాధి పనులు ఇవ్వకుండా వేధిస్తున్నారని, టీడీపీ నాయకులు పనులు చేయకుండానే మస్టర్లు వేసుకుంటూ నిధులు దోచుకుంటున్నారని విమర్శించారు.నిరంతరం విద్యుత్ కోతలు విధిస్తుండటంతో పసిపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గతంలో సకాలంలో అందుబాటులో ఉండే విద్యుత్ అధికారులు, సిబ్బంది ఇప్పుడు ఫోన్లు కూడా ఎత్తడం లేదని గ్రామస్తులు వాపోయారన్నారు.రైతులు ఏ గ్రామానికి వెళ్లినా యూరియా దొరకక బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని కాకాణి మండిపడ్డారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 'ఈ-క్రాప్' ద్వారా పారదర్శకంగా ఉచిత పంటల భీమా, ఇన్ పుట్ సబ్సిడీ మరియు రైతు భరోసాతో యూరియాను సమృద్ధిగా అందించామని గుర్తు చేశారు.ఇప్పుడు నకిలీ విత్తనాల బెడద, యూరియా కొరత మరియు పంటలకు గిట్టుబాటు ధర లేక రైతాంగం తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు,చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించి, ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు మొండిచేయి చూపించారన్నారు. డి ఏ లు, ఐ ఆర్ లు మరియు రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఉద్యోగ, పెన్షన్‌దారుల కుటుంబాలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీలో చేరికల పేరిట నడుస్తున్న డ్రామాలు హాస్యాస్పదంగా ఉన్నాయని కాకాణి ఎద్దేవా చేశారు:2024 సాధారణ ఎన్నికల్లో టీడీపీ తరఫున బూత్ ఏజెంట్లుగా కూర్చున్న వ్యక్తులకే మళ్లీ మళ్లీ పచ్చ కండువాలు కప్పి "పార్టీలోకి చేరికలు" అని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.విరువూరు గ్రామంలో బూత్ నంబర్ 4 ఏజెంట్‌గా పనిచేసిన చిల్లా మురళి అనే వ్యక్తికి తిరిగి కండువా కప్పడమే ఇందుకు నిదర్శనమని, ఇటువంటి నాటకాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్యానించారు.ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు ప్రభుత్వం కేసులు నమోదు చేస్తోందని, పోలీస్ స్టేషన్లలో వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు.ఇప్పటికే తిరుపతి ఎంపీ గురుమూర్తి ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తారని, త్వరలోనే ఎస్సీ కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను కూడా కలసి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.ఉచిత ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత జగనన్నది అయితే, నేడు ఆ బిల్లులను నిలిపివేసి పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ముగించారు.జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి సీఎం అయితేనే రాష్ట్రంలో మళ్లీ సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరులో నారాయణ నేత్ర జ్యోతి ప్రభంజనం

**ఇప్పటివరకు 10 వేల మందికి ఉచిత కంటి పరీక్షలు**

**స్కూల్ పిల్లల కోసం నారాయణ నేత్ర జ్యోతి విస్తరణ**

**వీఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు కేవలం 3 రోజుల్లోనే కళ్ళద్దాలు**

**3కోట్ల మొబైల్ వ్యాన్‌తో ఇంటి వద్దకే ఉచిత సేవలు అందిస్తున్న మంత్రి నారాయణ**






**నెల్లూరు,జులై 21 .అక్షర టైమ్స్ :** నెల్లూరులో నారాయణ నేత్ర జ్యోతి ఉచిత కంటి వైద్య శిబిరాలు, దంత సురక్ష కార్యక్రమాలు విశేష ఆదరణతో నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆలోచనతో ప్రారంభమైన ఈ సేవలు ఇప్పుడు పాఠశాల విద్యార్థులకు కూడా విస్తరించాయి. ఇటీవల నెల్లూరులోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కేవలం మూడు రోజుల్లోనే కళ్ళద్దాలను అందజేశారు. మంగళవారం నారాయణ హాస్పిటల్ కంటి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సుధా, 44 డివిజన్ ఇంచార్జి దర్శి హరికృష్ణ మాట్లాడుతూ, నారాయణ నేత్ర జ్యోతి అనే ఈ ప్రోగ్రామ్‌ని డాక్టర్ పొంగూరు నారాయణ గారు ప్రజా సేవలో భాగంగా మార్చి 8న ప్రారంభించారని, గత నాలుగు నెలల కాలంలో దాదాపు 10,000 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి, 6,000 మందికి పైగా ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రజలు పనులు మానుకుని ఆసుపత్రికి వచ్చే ఇబ్బంది లేకుండా, ప్రతిరోజూ సాయంత్రం 4:00 నుండి 8:00 గంటల వరకు క్యాంపులు నిర్వహిస్తున్నామని, సీనియర్ డాక్టర్లతో కూడిన సుమారు మూడు కోట్ల రూపాయల అత్యాధునిక మొబైల్ వ్యాన్‌ను నేరుగా ప్రజల వద్దకే పంపుతున్నామని పేర్కొన్నారు. ఏ మెడికల్ కాలేజీలో లేని విధంగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సదుపాయాలు అందిస్తూ తమ డిపార్ట్‌మెంట్ కూడా ఎంతో సహకరిస్తోందని చెప్పారు. ఈ సేవలను స్కూల్ పిల్లలకు కూడా విస్తరించడంలో భాగంగా గత శనివారం వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో మొదటిసారి క్యాంప్ నిర్వహించి, కేవలం మూడు రోజుల్లోనే విద్యార్థులకు ఉచితంగా కళ్ళద్దాలు అందజేశామని, పిల్లలకు స్కూల్ పోకుండా ఆటంకం లేకుండా ప్రతి డివిజన్‌లోని పాఠశాలలను ప్లాన్ చేసి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వివరించారు. సొంత నిధులతో సమాజ శ్రేయస్సు కోసం ఆలోచిస్తూ, వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న డాక్టర్ పొంగూరు నారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వెంకట్రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టు పనులు 80.55 శాతం పూర్తయ్యాయి

**డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయడమే లక్ష్యం**

**ఎంపీ బీద మస్తాన్ రావు యాదవ్**




**నెల్లూరు,జులై 21 .అక్షర టైమ్స్ :** ఆంధ్రప్రదేశ్‌కు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, ఇప్పటికే 80.55 శాతం పనులు పూర్తయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించినట్లు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ తెలిపారు. ఈ విషయాన్ని తాను రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఓడరేవులు, నౌకాశ్రయాలు మరియు జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. పోర్టుకు అనుసంధానంగా టెట్టు రైల్వే స్టేషన్ వరకు 7.40 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణం చేపట్టగా, దీనికి రైల్వే శాఖ నుంచి ఆమోదం లభించిందని, ఇప్పటివరకు 30 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ పనులను కూడా డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయనున్నట్లు కేంద్రం పేర్కొన్నదని వెల్లడించారు. అలాగే జాతీయ రహదారి-16తో రామాయపట్నం పోర్టును అనుసంధానించే 5.5 కిలోమీటర్ల రోడ్డు పనులు 95 శాతం పూర్తయ్యాయని, ఈ కనెక్టివిటీ పనులను 2026 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. పోర్టు నిర్మాణంలో కీలకమైన బ్రేక్‌వాటర్ పనులు 97.98 శాతం, బెర్త్ నిర్మాణ పనులు 95.35 శాతం, డ్రెడ్జింగ్ పనులు 68.73 శాతం పూర్తయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించినట్లు ఎంపీ తెలిపారు. సాగర్‌మాల పథకం కింద దేశవ్యాప్తంగా పోర్టు కనెక్టివిటీ అభివృద్ధికి రూ.1,614.51 కోట్ల విలువైన 20 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, అందులో కేంద్ర ప్రభుత్వం రూ.406.54 కోట్ల ఆర్థిక సహాయం మంజూరు చేసి, ఇప్పటివరకు రూ.378.69 కోట్లు విడుదల చేసినట్లు కేంద్రం సమాధానంలో పేర్కొన్నదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం పోర్టు కనెక్టివిటీకి సంబంధించిన రెండు ప్రాజెక్టులకు కూడా కేంద్రం ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. అదేవిధంగా దేశంలోని ప్రధాన ఓడరేవుల్లో పర్యావరణహిత గ్రీన్ టగ్ ట్రాన్సిషన్ ప్రోగ్రామ్ (జిటిటిపి)ను దశలవారీగా అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. తొలి దశ 2027 డిసెంబర్ నాటికి, చివరి దశ 2040 ఆగస్టు 15 నాటికి దేశంలోని అన్ని పోర్టుల్లో 100 శాతం గ్రీన్ టగ్‌లను ప్రవేశపెట్టే లక్ష్యంతో కార్యక్రమం అమలవుతోందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ బీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ, రామాయపట్నం పోర్టు పూర్తి కావడం వల్ల నెల్లూరు జిల్లా, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, వాణిజ్య, ఎగుమతుల రంగాలకు కొత్త ఊతం లభిస్తుందని, వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. పోర్టు నిర్మాణంతో పాటు రైలు, రోడ్డు అనుసంధాన పనులు కూడా నిర్ణీత గడువులో పూర్తి కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# దళితుల పేరుతో టిడిపి నేతలు రాజకీయాలు చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ విమర్శలు




**కావలి,జులై 21 .అక్షర టైమ్స్ :** స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. దళితుల సంక్షేమం పేరుతో కొందరు రాజకీయ నాయకులు కపట రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దళితులపై ప్రేమ ఉన్నట్లు బయటకు మాట్లాడే నాయకులు, గతంలో దళితులు, గిరిజనులు, మహిళలు, జర్నలిస్టులు, విద్యార్థులు తదితర వర్గాలపై జరిగిన ఘటనల సమయంలో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గతంలో చోటుచేసుకున్న వివిధ సంఘటనలను ప్రస్తావిస్తూ, దళితులపై దాడులు, కేసులు, వేధింపులు జరిగినప్పుడు న్యాయం కోసం గొంతెత్తని వారు ఇప్పుడు దళితుల పరిరక్షకులుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కోళ్లదిన్నె ఘటన, ఆత్మకూరు రాజేష్, పైడి హర్ష, జర్నలిస్టు శ్రవణ్ తదితరులకు సంబంధించిన సంఘటనలను గుర్తు చేస్తూ, ఆ సందర్భాల్లో బాధితులకు అండగా నిలవకుండా ఇప్పుడు దళితుల పట్ల అపారమైన ప్రేమ చూపిస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. దళితులపై అన్యాయం జరిగిన ప్రతి సందర్భంలో ఒకే విధమైన వైఖరి ఉండాలని, రాజకీయ అవసరాల కోసం మాత్రమే దళితుల పేరును ఉపయోగించడం సరైన పద్ధతి కాదన్నారు. ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం, జరిగిన తప్పులను సమర్థించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం నిజాయితీగా పోరాడాల్సిన అవసరం ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం వారి పేరును వినియోగించడం మానుకోవాలని వారు కోరారు. గతంలో జరిగిన ఘటనలపై ప్రజలే నిజానిజాలను పరిశీలించి తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ కందుల శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుందర్రాజన్, అక్కిలిగుంట మాల్యాద్రి, పరుసు మాల్యాద్రి మరియు పలువురు దళిత నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జి వై.జే.పద్మశ్రీ



**నెల్లూరు,జులై 21 .అక్షర టైమ్స్ :** యువత చెడు వ్యాసనాల జోలికి వెళ్లకుండా మంచి జీవితాన్ని నిర్మించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి వై. జే. పద్మశ్రీ పేర్కొన్నారు . హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వై జె పద్మశ్రీ మంగళవారం సంఘం చెక్ పోస్ట్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వై. జె . పద్మశ్రీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అనగా మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగిస్థాయన్నారు. మాదకద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనమని ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గంలో నడిపిస్తున్న దురాలవాట్లలో మాదకద్రవ్యాలు వినియోగం తీవ్రమైనదన్నారు. ధూమపానం మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని, ఒకసారి దీనికి బానిసలైన తర్వాత దీనిని సంపాదించడానికి ఎంతటి ఆకృత్యాలు నేరాలు చేయడానికి వెనుకాడరన్నారు. మీకు ఏమి అవసరమైనా మా టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేయవలసిందిగా కోరారు. భారతదేశంలో వ్యక్తులు మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు అయితే 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగానూ వెనుకబడిన వర్గాలకు నిరక్షరాశులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయసహాయం అందజేయాలని, ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా అధికార సంస్థల ఏర్పాటుచేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ ఎం సుబ్బారెడ్డి, ఆత్మకూరు సిఐ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

